# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 9, మే 2024 8 పేజీలు




## రాజన్న సేవలో ప్రధాని మోదీ



వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దర్శించుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని వేములవాడకు వచ్చారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా వేములవాడకు చేరుకున్న మోదీకి హెలిప్యాడ్ వద్ద పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు.

2లో...



### పదేళ్ల కాలంలో అన్ని రంగాలను

# అభివృద్ధి చేశాం

- దేశంలో మూడో విడత ఎన్నికలు పూర్తయ్యాయి
- ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుంది
- భూతద్దం పెట్టి చూసిన కాంగ్రెస్ కనిపించట్లేదు
- బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేయము
- ముస్లిం రిజర్వేషన్లు మాత్రమే రద్దు చేస్తాం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి కుంభకోణాలకు కేరాఫ్‌గా మారాయి
- ఆర్ఆర్ విషయంలో తెలంగాణ ప్రజలకు విముక్తి కావాలి
- బండి సంజయ్ గెలుపు ఖాయం.. బీఆర్ఎస్, కాంగ్రెస్ గల్లంతు
- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

వేములవాడ, ప్రభాతవార్త: 10 సంవత్సరాల బీజేపీ పాలనలో దేశంలోని అన్ని రంగాలను అభివృద్ధి చేశామని భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు వచ్చారు. బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్నానని అన్నారు. మూడవ విడత ఎన్నికలు పూర్తయ్యాయని, ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బూతద్దం పెట్టి చూసిన కనిపించడం లేదని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేయబోమని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు మాత్రమే రద్దు చేస్తామని అన్నారు. మీరు వేసే ఓటుతో ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలో మెరుగు పడ్డామని, కాశ్మీర్ దేశంలో అంతర్భాగం అయిందని అన్నారు.



2లో..

## వర్షానికి కొట్టుకపోయిన ధాన్యం



గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండలంలో బుధవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. మండలంలోని కొత్తపల్లి, రాజుపేట, శ్రీగాధ గ్రామాలలో గాలివాన బీభత్సానికి చెట్లు నేలకొరిగాయి. గాలివానతో కురిసిన భారి వర్షానికి ధాన్యపు రాశులు కొట్టుకపోయాయి. కొతకు వచ్చిన పంట పొలాలకు వర్షం మూలంగా తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలుస్తుంది.

2లో..

### పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు

## 10వ తేదీ వరకు పెంపు

### రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి



కరీంనగర్,ప్రభాతవార్త: ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ మరో రెండు రోజుల గడువు పెంచిందని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తేదీ వరకు మొదట గడువు ఉండగా 10వ తేదీ వరకు రెండు రోజుల పాటు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని పేర్కొన్నారు.

2లో...

# పదేళ్ల కాలంలో అన్ని రంగాలను అభివృద్ధి చేశాం



మొదటి పేజీ తరువాయి..

మూడవ విడత ఎన్నికలు పూర్తయ్యాయని, ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బూతద్దం పెట్టి చూసిన కనిపించడం లేదని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేయబోమని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు మాత్రమే రద్దు చేస్తామని అన్నారు. మీరు వేసే ఓటుతో ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలో మెరుగు పడ్డామని, కాశ్మీర్ దేశంలో అంతర్భాగం అయిందని అన్నారు. ఇంత పొద్దున సభకు రావడం నేను ఎక్కడ చూడలేదని సంతోషం వ్యక్తం చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మూడు సార్లు చేసిన ఎక్కడా మీటింగ్‌ల వద్ద ప్రొద్దున ఏర్పాటు చేసిన సభలలో ఇంత జనం చూడలేదని అన్నారు. వ్యవసాయ ఆర్థిక రంగాలను కాంగ్రెస్ పార్టీ సమస్యలుగా మార్చిందని పేర్కొన్నారు. ఫసల్ బీమా యోజన ప్రవేశ పెట్టి రైతులను ఆదుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుటుంబ పార్టీలుగా మారి అవినీతికి కేరాఫ్ అయ్యాయని అన్నారు. తెలంగాణను కాపాడాలంటే కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను వెళ్లగొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు బిఆర్ఎస్ ఏదో సాధిస్తుందని అనుకున్నామని, కానీ కుటుంబ ప్రయోజనాలకోసమే పని చేసిందని ఎద్దేవ చేశారు. అదే ధోరణిలో కాంగ్రెస్ పార్టీ వెళ్తుందని అన్నారు. అప్పటి ప్రధాని పివి నర్సింహా రావును కాంగ్రెస్ పార్టీ అవమానపరిచిందని, బిజెపి మాత్రం గౌరవం ఇచ్చిందని అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎన్నో విమర్శలు చేసిందని, కాళేశ్వరం అవినీతి అయిందని అన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు దొంగలే అని విమర్శించారు. తెలంగాణ ట్రిబుల్ ఆర్ సినిమాకు ఏ విధంగా కలెక్షన్ వచ్చిందో అదే విధంగా కాంగ్రెస్‌లో జరుగుతుందని అన్నారు. డబుల్ ఆర్ విషయంలో తెలంగాణ ప్రజలు విముక్తి కావాలని కోరారు. యువ రాజు రాహుల్ గాంధీ ప్రొద్దున లేస్తే పదే పదే అంబానీ ఆదాని, అంబానీ ఆదానీ అంటూ విమర్శస్తు చేస్తూ ఉండే వాడని, ఈ మధ్యలో అంబానీ ఆదానీలపై విమర్శలు ఎందుకు ఆపారో వాళ్ల మధ్యల ఏం జరిగిందో తెలియదన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేస్తున్నారని చెప్పారు. అక్కడ ఎంఐఎంఎకు బిజెపి గట్టి పోటీ ఇస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ వైఖరి చెప్పడం లేదని మండిపడ్డారు. అయోధ్య రామ మందిరం విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అడ్డంకులు సృష్టించిందని అన్నారు. రామ మందిరం నిర్మాణం ఆపేందుకు ఎన్ని కుట్రలు చేసిన ఆలయాన్ని నిర్మించుకోవడం గర్వంగా ఉందని తెలిపారు. కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థులు బండి సంజయ్, గోమాస శ్రీనివాస్, గొడెం నగేష్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇంటికి వెళ్లి మోడీ వచ్చాడు నమస్కారం చెప్పాడని అందరికీ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు, పార్టీ నాయకులు గంగ్ర నళిని, రాణి రుద్రమ దేవి, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 80వేల మది ప్రజలు ఈ సభలో పాల్గొన్నారు.







# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు 10వ తేదీ వరకు పెంపు

మొదటి పేజీ తరువాయి..

8వ తేదీ వరకు మొదట గడువు ఉండగా మే 10వ తేదీ వరకు రెండు రోజుల పాటు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులు అందరూ వినియోగించుకో వాలని సూచించారు. కరీంనగర్‌లోని సెయింట్ ఆల్ఫోన్స్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగి ంచుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.



# ఆపద్బాంధవులుగా నిలుస్తున్న ఆర్‌పీఎఫ్ పోలీసులు

*వరంగల్, మే 8 (ప్రభాతవార్త):*

జీవితంపై విరక్తిచెంది క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడే వారిపట్ల అదేవిధంగా ఇంటిని విడిచిన చిన్నారులు తప్పిపోయి రైల్వేస్టేషన్‌లలో తచ్చాడుతున్నవారిపట్ల వరంగల్ (ఆర్‌పీఎఫ్) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది వారికి ఆపద్బాంధవులుగా మారి గుండె ఆగిపోయే క్షణంలో సైతం పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడే వారిని కాపాడి హీరోలుగా నిరూపిస్తున్నారు. వరంగల్ పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం విషాదం అంచున్న ఉన్న 33ఏళ్ల మహిళ ఆమె ఎనిమిదినెలల పసికందును ఆర్‌పీఎఫ్ పోలీసు కానిస్టేబుళ్లు ఎం.విజయ్‌కుమార్, ఎల్.రమేష్‌లు వారి ధైర్యానికి అవధులులు లేవని నిరూపిస్తు వారి ఇద్దరిని రక్షించారు. కుటుంబ సమస్యలతో సతమతమవుతున్న ఆ మహిళ వరంగల్ రైల్వే స్టేషన్‌లో పట్టాలపైకి దిగి ఆత్మహత్యకు పాల్పడేందుకు సిద్ధం కాగా, విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్లు గమనించి ఆమెను రక్షించారు. వరంగల్‌కు చెందిన సదరు మహిళ అప్పటికే నాలుగు నెలల గర్భిణీ అని, ఇంటికి తిరిగి వెళ్లేందుకు నిరాకరించడంతో ఆర్‌పీఎఫ్ అధికారులు సదరు మహిళకు పిల్లల జీవితంపై విలువలపట్ల అవగాహన కల్పించి సలహాలు ఇచ్చి సఖీ కేంద్రానికి అప్పగించారు. అదేవిధంగా బుధవారం మతిస్థిమితం సరిగాలేని అభినవ్ (11) అనే బాలుడు వరంగల్ రైల్వేస్టేషన్‌లో తిరుగుతుండగా అతడిని చేరదీసి వివరాలు తెలుసుకుని అప్పగించినట్లు రైల్వేపోలీసులు తెలిపారు. ఇప్పటివరకు ముగ్గురు బాలికలు, ఆరుగురు బాలురను రక్షించి చేరదీసినట్లు తెలియచేశారు.



# రాజన్న సేవలో ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి..











అక్కడి నుంచి ప్రత్యేక భద్రత మధ్య ఆలయంలోని ఉత్తర ద్వార దర్శనం నుంచి గుడిలోకి చేరుకున్నారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్థానాచార్యులు భీమా శంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఆశీర్వదించి, స్వామి శేష వస్త్రంకప్పి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయంలో మోడీని కలిసేందుకు దాదాపు 150 మందికి అనుమతించారు. దర్శనం తర్వాత ప్రతి ఒక్కరికి అభివాదం చేస్తూ మోడీ ముందుకు కదిలారు. మోడీని చూసిన భక్తులు మోడీ మోడీ అంటూ కేరింతలు వేస్తూ జై శ్రీరామ్ అంటూ హర్షద్వానాలతో చప్పట్లు కొట్టారు. అనంతరం బిజెపి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించేందుకు బయలు దేరారు. దర్శనం సమయంలో ఆలయంలో అర్చకులకు తప్ప భద్రత నేపథ్యంలో ఆలయ అధికారులకు ప్రవేశం కల్పించలేదు.

# వర్షానికి కొట్టుకపోయిన ధాన్యం

మొదటి పేజీ తరువాయి..

కోతకు వచ్చిన వంట పొలాలకు వర్షం మూలంగా తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలుస్తుంది. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షానికి కళ్ల ఎదుట తడిచిపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. భారీగా వీచిన ఈదురు గాలులకు ఆయా గ్రామాలలో కొద్ది గంటల పాటు విద్యుత్ అందరాయం ఏర్పడింది. విక్రయానికి సిద్ధంగా ఉన్న ధాన్యపు రాశులు నీటిపాలు కావడం ప్రాంత రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. అకాల వర్షంతో జరిగిన నష్టానికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని ప్రాంత రైతులు కోరుతున్నారు.

# పెద్దపల్లిలో దూకుడు పెంచిన కొప్పుల ఈశ్వర్

**- కెసిఆర్ ప్రచారంతో స్పీడ్**

**పెరిగిన కారు**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని తనదైన శైలిలో పెంచారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుంటే నాయకులు ప్రచార శైలిని పెంచడంతోపాటు కొప్పుల ఈశ్వర్ తన మాటలకు పదును పెడుతున్నారు. గత నాలుగు రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం, మంచిర్యాల నియోజక వర్గాలలో రోడ్ షోలు నిర్వహించారు. కెసిఆర్ రోడ్ షోలకు ఊహించని విధంగా ప్రజలు హాజరు కావడంతో పార్టీ క్యాడర్, ఇతర ముఖ్య నాయకులలో జోష్ పెంచడం ఆ పార్టీ నాయకత్వంలో నూతన జోష్ నిండిపోయింది. కెసిఆర్ పేల్చిన మాటల తూటాలు ఇక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా అదే డైలాగులు కొట్టడంతో పార్టీ రేంజ్ రోజు రోజుకు పెరిగిపోతుంది. కెసిఆర్ ప్రశ్నించిన విధంగా ఆరు గ్యారెంటీలు ఎక్కడ పోయాయి... మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెల 2500 వస్తున్నాయా.. అదేవిధంగా వృద్ధులకు నెలసరి పెన్షన్ రెండు వేల నుంచి నాలుగు వేల రూపాయలు వస్తుందా... అదేవిధంగా కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతోపాటు అదనంగా తులం బంగారం ఇస్తున్నారా... తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించి సాధించి రాష్ట్రం సాధించిన తరువాత



ఎన్నో సంవత్సరాల కాలం నుంచి ఎదురు చూస్తున్న పట్టణాలను జిల్లాలుగా ప్రకటిస్తే మంచిర్యాల, జగిత్యాల జిల్లాలను రద్దు చేస్తామని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నారని, ఇలాంటి ఉద్వేగ పూరితమైన ప్రసంగాలు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రసంగాలు చేయడం వలన ప్రజలలో, పార్టీ శ్రేణుల్లో కీలకమైన మార్పులు ఏర్పడినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 33 జిల్లాలను 17 జిల్లాలుగా కుదిస్తామని, పార్లమెంట్ నియోజక వర్గాలు జిల్లా కేంద్రాలుగా ఉంటాయని, ఈ మేరకు కొన్ని ముఖ్యమైన ఇంగ్లీష్ పేపర్లలో వార్తలు వచ్చిన దరిమిలా కెసిఆర్ జగిత్యాల, మంచిర్యాల పట్టణాల్లో జరిగిన రోడ్ షో కార్యక్రమాలలో ప్రజలను ఉద్దేశించి కెసిఆర్ ప్రసంగాలు చేశారు. ఇలాంటి ప్రసంగాలు కెసిఆర్ సభలకు మంచి ఊతమిచ్చాయి. జిల్లా కేంద్రంగా ప్రకటించిన పట్టణాలు ఇక జిల్లా కేంద్రంగా ఉండదని ప్రకటించిన ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకతను కెసిఆర్ మూటగట్టారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణం మాఫీ విషయంలో కూడా రైతులలో ఉన్న వ్యతిరేకతను కెసిఆర్ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం గత ఆరు నెలల క్రితం ప్రకటించిన హామీలు అమలు కావడం లేదని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఇక సింగరేణి సంస్థను కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి బిజెపితో జత కట్టి సింగరేణి సంస్థను ప్రైవేట్ పారిశ్రామిక వేత్తలకు లేదా పెద్ద పెద్ద మల్టీ నేషనల్ కార్పొరేట్ సంస్థలకు అమ్మడానికి కుట్రలు పన్నుతున్నారని ఘాటైన ఆరోపణలు కెసిఆర్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ, భాజాపా వాస్తవానికి ప్రత్యర్థులు అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కుట్ర పూరితంగా ఐక్యంగా సింగరేణి బొగ్గు గనుల సంస్థను అమ్మడానికి ఒక్కటై కుట్రలు పన్నుతున్నారని కెసిఆర్ రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. దరిమిలా బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థులకు ప్రజల మద్దతు కూడగట్టుతున్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవడానికి జరిగే ప్రచారాలను విజయవంతం చేస్తున్నారు. గోదావరిఖని ప్రాంతంలో ఆటో డ్రైవర్స్ ఐక్య పోరాట కమిటీ ఒక సమ్మేళనం నిర్వహించారు. ఆ సమావేశంలో పాల్గొన్న ఈశ్వర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్స్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్స్ కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆటో డ్రైవర్స్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ఒక పోరాటం రూపకల్పన చేస్తుందని కొప్పుల ఈశ్వర్ ఆటో డ్రైవర్స్ కార్మికులకు భరోసా ఇచ్చారు.

## జీవితంలో చివరి దశలో ఉన్నా

**ఆదరించండి-ఆశీర్వదించండి-ఎంపిగా గెలిపించండి**

**కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



నా రాజకీయ జీవితంలో ఎంతో అభివృద్ధి పనిచేశానని నేడు చివరి దశలో ఉన్నానని ఓటు వేసి ఎంపిగా చివరి దశలో ఉన్నానని ఓటు వేసి ఎంపిగా గెలిపించాలని నిజాంబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండల కేంద్రంలో బుధవారం కార్నర్ మీటింగ్‌లో నిజాంబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి, స్థానిక నియోజకవర్గ ఇంచార్జీ ముత్యాల సునీల్‌కుమార్‌తో కలిసి కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో బిజెపి, బిఆర్ఎస్ నాయకులు చేరగా కండువా కప్పి ఎమ్మెల్సీ ఆహ్వానించారు. పదేళ్ల బిఆర్ఎస్, బిజెపి పాలనలో ఏ సంక్షేమ పథకాలు అందించే అవకాశం లేదని ప్రజలు ఆలోచించాలని, రేషన్‌కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు కాలేదని, రైతులు పదేళ్ల నుండి ఏటా రెండు పంటలు కోల్పోయారని, నిజాంబాద్‌కు అరవింద్ ఏం అభివృద్ధి చేశాడో చెప్పాలని, పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని చేయలేదని, చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఇప్పటికీ చేయలేదని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని చక్కెర కర్మాగారాలు పునరుద్ధరించేందుకు మంత్రివర్గ సంఘం ఏర్పాటు చేశారని అన్నారు. బిజెపి రైతులకు ఒక్కసారైనా రుణమాఫీ చేసిందా అని ప్రశ్నించారు. ఖరీఫ్ పంట నాటికి రెండు లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తుందని అన్నారు. ఇప్పటికే రూ.500 లకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఫ్రీ విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు చేస్తామని, కట్‌ఆఫ్ డేట్ లేకుండా బిడి కార్మికులందరికీ రూ.4 వేల పెన్షన్ అందిస్తామని, కళ్యాణలక్ష్మి లక్షతో పాటు తులం బంగారం అందిస్తామని, గల్ఫ్ కార్మికులు మరణిస్తే రూ.5 లక్షల ఆర్థికసాయం అందిస్తామని అన్నారు. జీవితంలో చివరికి వచ్చిన ఆదరించండి. ఆశీర్వదించండి. ఎంపిగా గెలిపించండి అని జీవన్‌రెడ్డి అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్‌షాప్‌లో టిబిజికెఎస్ శ్రేణుల ప్రచారం

**- గని కార్మికుల కష్ట సుఖాలు**

**తెలిసిన వ్యక్తిగా కొప్పులను గెలిపించండి**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి ఆర్జీ 1 ఏరియా వర్క్‌షాప్‌లో టిబిజికెఎస్ నాయకులు బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్ధతుగా బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు బొగ్గు గని కార్మికుడిగా పని చేసి, వారి కష్ట సుఖాలు తెలిసిన బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తామని వర్క్‌షాప్ కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. సింగరేణి కార్మికులకు 134 సంవత్సరాల చరిత్రలో సాధించిన హక్కుల కంటే ఎక్కువ హక్కులు ఇప్పించిన ఘనత టిబిజికెఎస్, కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. బొగ్గు గనులు వేలం పాటకు వెళ్లకుండానే సింగరేణికి దక్కాలంటే టిఆర్ఎస్ గెలవాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్మికులకు ఆదాయ పన్ను రద్దు కావాలన్న, 240 గజాల ఇంటి స్థలం రావాలన్న టిఆర్ఎస్ నాయకులు గెలవాలని అన్నారు. గతంలో తప్పు చేశాం... ఈ దఫా కారుకే ఓటు వేసి పొరపాటు సరిదిద్దుకుంటామని కార్మికులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామ్మూర్తి, పర్లపల్లి రవి, ఎల్.వెంకటేష్, వడ్డెపల్లి శంకర్, తోడేటి శంకర్ గౌడ్, చెలుకలపల్లి శ్రీనివాస్, జనగామ మల్లేష్, కొండ్ర అంజయ్య, ఎం.వెంకటస్వామి, ఆర్.కిరణ్, సదయ్య, బాలాజీ, రాంచందర్, పోశం, బొగ్గుల సాయి, కందే ప్రసాద్, రొడ్డ సంపత్, కొప్పుల రాందాస్ తదితరులున్నారు.



## సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీని కలిసిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



వరిదాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన కోసం బుధవారం జగిత్యాల జిల్లాకు విచ్చేసిన ఫుడ్ అండ్ సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్‌ను బుదవారం జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న డిఎస్ చౌహాన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్పీగా పనిచేశారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కరీంనగర్ జిల్లా కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్‌ను పలువురు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కరీంనగర్ పొన్నం కాంప్లెక్స్‌లోని తన నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్, జన్మదినం సందర్భంగా తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా కరీంనగర్ రాజరాజేశ్వరి క్షేత్రంలో ప్రత్యేక పూజలు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయన సతీమణితో కలిసి చేశారు. పొన్నం జన్మదినం సందర్భంగా బుర్ర సతీష్ రాసిన పాటను విడుదల చేసినట్లు ఒక ప్రకటనలో కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు.

## కాంగ్రెస్ మాయ మాటలను మళ్లీ నమ్మొద్దు మోసపోతారు

**- బిఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

**- రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్‌లో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

కాంగ్రెస్ మాయ మాటలను మళ్లీ నమ్మొద్దు మోసపోతారని బిఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రామగుండం అసెంబ్లీ సెగె ్మంట్‌లో బుధవారం బిఆర్ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా బిఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఉదయం ంస్థానిక ప్రధాన చౌరస్తాలో పారిశుద్ధ్య కార్మికులను కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నమ్మి మోసపోవద్దని వారు పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో చేసిన పొరపాటును సరిద్దిదుకోవాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కెసిఆర్‌కు మద్ధతుగా నిలవాలని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీలో గెలిపించాలని, ప్రజా సమస్యలపై పార్లమెంట్ ప్రజల తరుపున గొంతెత్తాలంటే అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా రామగుండం నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. గీతకార్మికులను కలిసి సిఎం కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలనుపంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలనను వివరించారు. ఈసారి ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు.



# ఘనంగా బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** బోయినిపల్లి మండల కేంద్రంలో బీరప్ప కామరాతి జాతర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా బోనాలను భక్తులు సమర్పించి దీప, ధూప నైవేద్యాలతో బీరప్ప దేవుని కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చి చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెన్నెల రమణా రెడ్డి, మండల సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, బోయిని ఎల్లేష్, ఏనుగుల అనిల్, సాంబలక్ష్మి రాజాం, గొల్ల కురుమ సంఘం నాయకులు, పిల్లలు, పెద్దలు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆకాల వర్షం నుండి వరిధాన్యాన్ని కాపాడుకోవాలి

**- జిల్లా సహాకార అధికారి శ్రీమాల**

**మంథని - ప్రభాతవార్త:** రైతులు కష్టపడి పండించిన పంటను ఆకాల వర్షాల నుండి కాపాడుకోవాలని జిల్లా సహాకార అధికారి శ్రీమాల అన్నారు. బుధవారం మంథని సహాకార సంఘం పరిదిలో ఏర్పాటు చేసిన శ్రీరాంనగర్, గంగాపురి, మంథని ఏఎంసి, ఎక్లాస్‌పూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిక వరిధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం ఆకాల వర్షానికి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేయాలన్నారు. ధాన్యం తడవకుండా ఉండటానినిక అవసరమైన టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వివరాలు ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయటంతో పాటు ట్యాబ్‌లో నమోదు చేసి త్వరితగతిన ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో జమచేసే విధంగా చూడాలన్నారు. అనంతరం సంఘం భవనాన్ని సందర్శించి



సంఘం ద్వార చేపట్టుతున్న వ్యాపారాల గురించి అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు_లో సహాకార సంఘాల ద్వార మరిన్ని వ్యాపారాలు చేసేందుకు తగిన చేపట్టాలని సూచించారు. డిసిఓ వెంట సహాకార శాఖ సూపరిండెంట్ సువర్ణతో పాటు సంఘం సిబ్బందిపాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్ర్రాన్ని పరిశీలించిన డిఎల్‌పిఓ

**ముత్తారం, ప్రభాతవార్త:** ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించేందుకు ముత్తారం మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను డిఎల్‌పిఓ శంకర్ ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు కలిసి బుధవారం పరిశీలించారు. ముత్తారం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పోలింగ్ సెంటర్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ రోజు ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, ఎవరికీ ఎలాంటి ఇబ్బందులకు ఎదురు కాకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వేణు మాదవ్, కార్యదర్శులు కుమార్, శ్యాంప్రసాద్ తదితరులున్నారు.



# అడవిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- డిఎఫ్ఓ వెంకటేశ్వర్‌రావు**

**రాయికల్, ప్రభాతవార్త:** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని అటవీని డిఎఫ్ఓ వెంకటేశ్వర్‌రావే బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాట్లాడారు. ఇంకుడు గుంతలు తీయడం వల్ల వర్షాకాలంలో నీరు భూమిలో ఇంకే విధంగా ఉంటుందని దానివల్ల భూమిలో గ్రౌండ్ వాటర్ పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. వర్షాలు పడడం వల్ల పంటలు సమృద్ధిగా పండుతాయని సూచించారు. అడవులను కాపాడుకోవడం వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుందని, ఉష్ణోగ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు వారి ఇండ్లలో పండ్ల మొక్కలు పెంచుకున్నట్లయితే వాటి వల్ల పండ్లు లభిస్తాయని అన్నారు. పర్యావరణాన్ని కాపాడినవాళ్ళం అవుతామని అన్నారు. అనంతరం అడవిని సందర్శించి



అడవిని ఎవరైనా నరికి నట్లయితే అటవీ చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం అటవీ శాఖ సిబ్బందికి అడవిని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ప్రణిత్‌కౌర్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ రవికుమార్, ఎఫ్‌బిఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో రైతుల ఆందోళన

**ఇల్లంతకుంట, మే 8, ప్రభాతవార్త:** కురుస్తున్న అకాల వర్షాలతో ఇల్లంతకుంట మండల రైతాంగం ఆందోళన చెందుతుంది. కొనుగోలు సెంటర్లలో వరి ధ్యానం పోసి కొనుగోలు జరగని రైతులు వర్షాలు పడడం వల్ల ఆందోళన చెందుతున్నారు. ఇల్లంతకుంట మండలానికి చెందిన ముత్తయ్య అనే రైతు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో 12 తేదీన కొనుగోలు సెంటర్లో వరి ధాన్యం పోసిన ఇంతవరకు జోక లేదని రైతు తన ఆవేదన వ్యక్తపరిచారు. వర్షాలు పడుతుండడం వల్ల ధాన్యం నాని పోతుందేమోనని భయబ్రాంతులకు లోనవుతున్నారు. మండలంలోని వరి ధాన్యాన్ని ఇల్లంతకుంట పాక్స్ 20 సెంటర్లలో గాలి పెల్లి పాక్స్ 5 సెంటర్లలో మరికొన్ని గ్రామాల్లో డీసీఎంఎస్ వద్ద కొనుగోలు చేస్తుంది. కొన్ని సెంటర్లలో త్వరితగతిన వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమం మందకోడిగా సాగుతుంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోకుండా కొంతమంది రైతులు మధ్య దళారులకు తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. 2050 రూపాయలు చొప్పున తమ ధాన్యాన్ని ప్రైవేటుకు అమ్ముకుంటున్నారు. క్వింటాలు ఒకంటికి ఒక కిలో బస్తా మరో కిలో పెళ్ల పేరుతోరెండు కిలోల తరుగు క్వింటాలకు మధ్య దళారులు కట్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఒక కిలో బస్తా మరో కిలో పెళ్ల పేరుతో రెండు కిలోల తరుగు క్వింటాలుకు మధ్య దళారులు కట్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇక ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో క్వింటాలకు ఐదు కిలోల చొప్పున కట్ చేస్తున్నారని రైతులు తెలిపారు. ఇల్లంతకుంట గ్రామానికి చెందిన రమాదేవి అనే రైతు మాట్లాడుతూ తాము 250 బస్తాలు జోకితే 96 క్వింటాళ్లకే వచ్చిందని రమాదేవి ఆరోపించారు. మిగతా 25 కిలోలు ఎటు పోయినుట్టు అని ఆమె ప్రశ్నించారు. ఇల్లంతకుంట కొనుగోలు సెంటర్లో క్వింటాలుకు 5 కిలోలు కట్ చేస్తూ ట్రాక్టర్ యజమానులకు బస్తాకు మూడు రూపాయలు చొప్పున రైతు కట్టి ఇస్తున్నాడని హమాలీ చార్జ్ క్వింటాలకు 55 రూపాయల చొప్పున తీసుకుంటున్నారని ఇది ఒక్కొక్క కేంద్రంలో ఒక్కొరకంగా కొనసాగుతుందని రైతులు అంటున్నారు. ఏది ఏమైనా కొనుగోలు సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి వరి ధాన్యం వర్షార్పణం కాకుండా చూడాలని మండల రైతులు కోరుతున్నారు.



## తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు



**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలంలోని పలు గ్రామాలలో నిన్ని కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని జిల్లా అధికారులు డిఆర్డిఓ పిడి రవీందర్‌రాథోడ్,డిపిఎం కె.రవి అబ్బాపూర్,పెద్దాపూర్ పలు గ్రామాలలో అధికారులు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం కుప్పలను పరిశీలించి,తడిసిన వరి ధాన్యం ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అలాగే మండలంలో వడుకాపూర్‌లో 45 క్వింటాళ్లు,వెంకట్రావు పల్లెలో 85 క్వింటాళ్లు,కాచాపూర్‌లో 65 క్వింటాళ్లు,బాలరాజుపల్లి 25 క్వింటలు జూలపల్లిలో 23 క్వింటాళ్లు,తెలుకుంటలో 26,పెద్దాపూర్ లో 32 క్వింటాళ్లు,అబ్బాపూర్‌లో 18,కుమ్మరికుంట 28,కొనరావుపేటలో 8 క్వింటాళ్లు,మొత్తం 358 క్వింటాల వరి ధాన్యం నష్టం జరిగినదని హాజరు పట్టిల నమోదు చేసుకునమని ఏవోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ మల్లేశం,ఐకెపి సెంటర్ల ఇన్చార్జీలు రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు సత్వరమే తరలించాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, సుగ్లాంపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంరక్షించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, టార్ఫాలిన్లను సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని, నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యాన్ని శుభ్ర పర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడీ క్లీనర్‌లను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం.. పట్టింపు లేని ప్రజాప్రతినిధులు, అధికారులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గల మూడో వార్డుకు వెళ్ళే ప్రధాన రహదారి పైన పెద్ద గుంత (రంధ్రం) పడి ప్రమాదకరంగా మారింది. ఈ రంధ్రం ఏర్పడి చాలా రోజులు గడుస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ప్రమాదకరంగా మారిన రహదారిని ప్రజాప్రతినిధులు గాని నాయకులు గాని అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టేలేదని వారు తెలిపారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కాదని, ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి సమస్య ను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



జగిత్యాల వార్త

# ఘనంగా రెడ్‌క్రాస్,రెడ్ క్రెసెంట్ దినోత్సవ వేడుకలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రపంచ రెడ్‌క్రాస్,రెడ్ క్రెసెంట్ దినోత్సవం సందర్భంగా జగిత్యాల టీఆర్‌నగర్‌లో బస్తీ దవాఖాన వద్ద రెడ్‌క్రాస్,రెడ్ క్రెసెంట్ దినోత్సవ వేడుకలు నిర్వహించడంతో పాటుగా మొబైల్ మెడికేర్ యూనిట్ వైద్య శిబిరం నిర్వహించారు.జగిత్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బుధవారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా సంక్షేమ శాఖ అధికారి,వెటర్నరీ ఎండి డా.భోగగిరి నరేష్,ఎస్సీ కార్పొరేషన్ ఈడి కుందారపు లక్ష్మీనారాయణ,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సెక్రటరీ మంచాల కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్,మస్తీ



దవాఖాన వైద్యులు డాక్టర్ సందీప్,డాక్టర్ కృష్ణతేజ,వైద్య సిబ్బంది,ఎఎన్ఎం,ఆశా వర్కర్లు,ఉమెన్ ఎంపోవర్ మెంట్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటుగా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడడానికి గాను రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ పలు సామాజిక కార్యక్రమాలు జరుపుతున్నందుకు గాను హర్షం వ్యక్తం చేశారు.రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 8న ప్రపంచ రెడ్‌క్రాస్,రెడ్ క్రెసెంట్ దినోత్సవం జరుపుకుంటారని వివరించారు.జిల్లా కమిటీ చైర్‌పర్సన్‌గా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాష ఆధ్వర్యంలో జిల్లా రెడ్ క్రాస్ ద్వారా రక్తదాన శిబిరాలు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని శ్రీనివాస్ వివరించారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



రాష్ట్ర రోడ్డు రవాణా,బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ 57వ జన్మదిన వేడుకలను కొడిమ్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో బుధవారం కేక్‌కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలివేరి నారాయణగౌడ్,మాజీ కెడిసిసి బి డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి,ఎంపిటిసి సభ్యులు జామల్పూరి రాజేశ్వరి, పర్లపల్లి ప్రసాద్,లక్ష్మణ్,మాజీ సర్పంచులు పిడుగు ప్రభాకర్, రాజమల్లు, నర్సయ్య, మాజీ ఎంపిటిసిలు చంద్రమోహన్‌రెడ్డి,శంకర్,సురుగు శ్రీనివాస్, నాయకులు కొండూరి రాజేష్,చిలువేరి ప్రసాద్, జితేందర్‌రెడ్డి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ గడువు ఈనెల 10 వరకు పొడిగింపు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల (విఎఫ్‌సి) ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈనెల 10వ తేది వరకు గడువును పొడిగించిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.నేటితో గడువు ముగియగా,ఎన్నికల సంఘం మరో రెండు రోజుల పాటు గడువు పొడిగించిందని తెలిపారు.ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించేందుకు మరో రెండు రోజుల గడువు పెంచిందని ఈనెల 8వ తేది వరకు గడువు ఉండగా మే 10 వరకు రెండు రోజుల అవకాశం కల్పించినందున ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

*ధర్మపురి,ప్రభాతవార్త :*



భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన యమధర్మరాజు దేవాలయంలో బుధవారం అర్చకులు రుద్రాభిషేకం నిర్వహించారు.ఉదయం వేళలో మన్య సూక్తం,ఆయుష్య సూక్తంతో అభిషేకం, హోమం, హారతి, మంత్రపుష్పం,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంలో పాటు శ్రీ లక్ష్మి నర్సింహస్వామి వారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ దమ్మన్నపేట గ్రామస్తుల ఆవేదన

*ధర్మపురి,ప్రభాతవార్త :*



తమ గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి ఓవర్ లోడ్ సమస్యతో తరచుగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అధికారులు తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ దమ్మన్నపేట గ్రామానికి చెందిన యువకులు,రైతులు విద్యుత్ శాఖ కార్యాలయంలో తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఓవర్ లోడ్ సమస్యతో ప్రతిరోజు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని,అలాగే గ్రామానికి చెందిన లైన్‌మెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్ తెలుసుకొని గ్రామస్తులతో పాటు విద్యుత్ కార్యాలయానికి వెళ్లి సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించగా,తమ ఉన్నతాధికారుల అనుమతి తీసుకొని సమస్యను పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ రాకేష్ వారికి వివరించారు.

# దాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు

**తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయాలి**

**రైతులు అధైర్య పడవద్దు**

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**రైస్ మిల్లులు వెంటనే దాన్యాన్ని అన్‌లోడ్ చేయాలి**

**రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ,ఫుడ్ అండ్ సివిల్ సప్లయ్ కమీషనర్ సివిల్ సప్లయ్ డిఎస్ చౌహాన్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*




దాన్యం కొనుగోలులో రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని సివిల్ సప్లై కమిషనర్ డిఎస్ చౌహాన్ పేర్కొన్నారు.మల్యాల మండల కేంద్రంలో గల రామన్నపేట్ ఐకెపి,మల్యాల ప్యాక్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలని బుధవారం తనిఖీ చేసిన అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో పాటు రైస్ మిల్లు యజమానులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో యాసంగి కాలంలో పండించిన వరిధాన్యంను వేగంగా కొనుగోలు చేయాలని అకాల వర్షాలతో తడిసిన దాన్యాన్ని కూడా పూర్తిస్థాయిలో కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడకూడదని హామీ ఇచ్చారని



వరిదాన్యం అమ్ముకునేందుకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అలాగే సేకరించిన దాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు ఎలాంటి సమస్య రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ప్రభుత్వ మొత్తం పోకస్ ఏసంగి వరి దాన్యం కొనుగోలు పైనే ఉందని వరిదాన్యం కొనుగోలుకు డబ్బులకు ఇబ్బంది లేదని నిదులు అందుబాటులో ఉన్నాయని అన్నారు.తదనంతరం జిల్లా సమీకృత కార్యాలయంలో వరిదాన్యం కొనుగోలు విషయంలో జిల్లా అధికారులతో,రైస్ మిల్లర్స్ పాడి ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు.వరిదాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అకాల వర్షాలు కురుస్తున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని వెంటనే రైస్ మిల్లులకి తరలించి సకాలంలో రైతులకు వారి వారి ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గల్ఫ్ (దుబాయి)లో యువకుడి మృతి

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన ఓ యువకుడు దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో 27వ తేది నాడు మృతి చెందాడు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొల్వాయి గ్రామానికి చెందిన బంద్ర రాకేష్(26) పేద కుటుంబం ఇద్దరు అక్క చెల్లెల్లు,చిన్న తనంలోనే అన్ని తానై కుటుంబ బరువు బాధ్యతలు మోసేవాడు ఎంత కష్టం చేసినా ఉన్న ఊరిలో కష్టాలు తీరకపోవడంతో పాటు ఉన్న ఊరిలో ఉపాధి కరువైన నేపథ్యంలో 6 సంవత్సరాల క్రితం దుబాయి వలస వెళ్లాడు.గల్ఫ్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న రాకేష్ రూం నుండి వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.గల్ఫ్‌లో మరణించిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేసియా అందించాలని వీలైనంత తొందరగా ఎన్ఆర్ఐ పాలసీ,గల్ఫ్ బోర్డు విధానం అమలులోకి తీసుకొచ్చి గల్ఫ్ బాధిత కుటుంబాలకు అండగా నిలబడాలని గల్ఫ్ కార్మికులు తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి 10 వరకు గడువు పొడగింపు

**- పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల సహాయ అధికారి బి.గంగయ్య**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి మే 10 వరకు గడువు పొడగించినట్లు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల సహాయ అధికారి బి.గంగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి ఎంచుకున్న వారందరూ మే 10లోగా ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

## అక్రమ పర్మిట్ రూంల నిర్వహణపై ఎక్సైజ్ దాడులు

**- వార్త కథనానికి స్పందన**


ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ సిట్టింగ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వైన్ షాపుల నిర్వహకులు అక్రమంగా పర్మిట్ రూంలు నిర్వహిస్తుండటంపై ఈ నెల 6న 'ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ సిట్టింగ్‌లు' అనే శీర్షికన వార్త దినపత్రిక కథనం ప్రచూరితం అయ్యింది. దీంతో పెద్దపల్లి ఎక్సైజ్ పోలీసు అధికారులు స్పందించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అక్రమంగా పర్మిట్ రూంలు నిర్వహిస్తున్న 11 వైన్ షాపులపై పెద్దపల్లి ఎక్సైజ్ సిఐ శిరీష తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ప్రధానంగా రంగంపల్లి సమీపంలోని గెజిట్ నెంబర్ పిడిపి 008 వినాయక వైన్స్‌లో నిర్వహిస్తున్న అక్రమ సిట్టింగ్‌లపై దాడులు కొనసాగించారు. బార్లను మైమరపించే విధంగా కస్టమర్లకు అధిక ధరలకు విక్రయిస్తున్న ఫిష్, చికెన్, బోటి, తలకాయ, కోడిగ్రుడ్లు తదితర వంటకాలను తొలగించి, ఇకపై వైన్స్ షాపుల్లో అక్రమంగా పర్మిట్ రూంలను నిర్వహించకూడదని, అంతేగాకుండా సిట్టింగ్‌లు చేపట్టరాదని, ఎలాంటి వంటకాలు కూడా కస్టమర్లకు వైన్స్‌లో విక్రయించరాదని ఎక్సైజ్ సిఐ శిరీష సూచనలు చేశారు. అదేవిధంగా వైన్స్‌లో మద్యం తీసుకునేందుకు వచ్చే వారికి మద్యం సేవించే క్రమంలో ఎలాంటి చైర్స్ గానీ, టేబుల్స్ గానీ ఉండకూడదని, వైన్స్ షాప్ నిర్వహకులకు పలు సూచనలు చేసినట్లు ఎక్సైజ్ సిఐ శిరీష తెలిపారు. ఒకవేళ వైన్ షాప్ నిర్వహకులు మళ్లీ అక్రమంగా ఇలాంటి చర్యలకు పాల్పడితే వైన్ షాప్ నిర్వహకులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడమే కాకుండా, అక్రమంగా నిర్వహించే పర్మిట్ రూంలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## టిపిజెఎసి కరపత్రాల ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిపిజెఎసి) ఆధ్వర్యంలో రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మే 2 నుంచి మే 11 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న 10 రోజుల ప్రచార కరపత్రాలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి మాట్లాడుతూ గత పదేళ్లు కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేసిన నిరంకుశ, ప్రజా వ్యతిరేక పాలనను, అవినీతిని ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని, ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడి కొమురయ్య, పొన్నం రాజమల్లయ్య, మార్వాడి సుదర్శన్, గాండ్ల మల్లేశం, రామల్లి బాపు, పులిపాక రవీందర్, కారెంగల సరేందర్ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన కొప్పుల దాసరి



ఎలిగేడు,ప్రభాతవార్త :

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎలిగేడు గ్రామానికి చెందిన సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు చెల్లెందుల చంద్రశేఖర్‌యాదవ్‌ను టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలు ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,యాదవ సంఘం నాయకులు మారం తిరుపతియాదవ్,తంగేళ్ల శ్రీనివాసులు ఉన్నారు.

## విష ఆహారం తిని గొర్రెలు మృతి



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామ శివారులో బుధవారం 12 గోర్లు మృత్యువాత పడ్డాయి. గొర్ల కాపరులైన చంద్రయ్య,రాజయ్య,అల్లంల కొమురయ్యలు వ్యవసాయభూములలో ఆహారం కోసం తోలుకపోగా విష గుళికలు తిని మరణించాయనీ బాధితులు తెలిపారు. సంఘటన స్థలానికి వెటర్నరీ డాక్టర్ చేరుకొని పోస్టుమార్టం చేసి క్రిమిసంకారముందు తిని చనిపోయినట్లు సుమారు వాటి విలువ,ఒక లక్ష యాభై వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితులకు వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్‌లో పెద్దంపేట్ మాజీ సర్పంచ్ చేరిక



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగిరి మండలం పెద్దంపేట మాజీ సర్పంచ్ చింతపట్ల నాగరాజు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బిఎల్ సూపర్ వైజర్లతో సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలోని బిఎల్ఓ సూపర్ వైజర్లతో ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధ్యక్షతన బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మత్తు పనుల పరిశీలన



జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలంలోని జూలపల్లి,పెద్దాపూర్ గ్రామాల్లో మిషన్ భగీరథ అధికారులు బుధవారం రోజున మంచి నీటి సరఫరా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లోని బోర్వెల్ల పనితీరు,మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. అధికారులకు తగిన సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మిషన్ భగీరథ ఈ ఈ గ్రేడ్ పూర్ణచందర్,మిషన్ భగీరథ ఈఈ ఇంట్రాలైన్ శ్రీనివాస్,ఎంపీడీవో పద్మజ,ఎంపీఓ కిరణ్,ఏఈ ఆర్డబ్ల్యూఎస్ సువిశాల,ఏఈ గ్రిడ్డు సంపత్,పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న రెండు ఫోన్లను బాధితురాలికి అప్పగించిన ఎస్సై ఎన్.శ్రీధర్



జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జూలపల్లి గ్రామానికి చెందిన ముక్కెర కొమరవ్వ అనే వ్యక్తి యొక్క రెండు ఫోన్లను పోగొట్టుకోవడంతో జూలపల్లి పోలీసు వారికి ఫిర్యాదు చేయగా పోలీసు వారు సీఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి బుధవారం రోజున జూలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీధర్ బాధితురాలికి ఫోన్‌ని అందజేయనైనది. ఈ సందర్భంగా జూలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఈ అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు,లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి.



# చిరుతపులి దాడిలో లేగదూడ మృతి: -ధర్మారంలో ఘటన-రూ.80 వేల వరకు నష్టం

## -ప్రభుత్వం పరిహారం ఇప్పించాలని బాధిత రైతు వేడుకోలు





కోనరావుపేట,ప్రభాతవార్త:
కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో చిరుతపులి దాడిలో లేగదూడ మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మల్లవేని శ్రీనివాస్‌కు చెందిన లేగదూడ పై చిరుతపులి దాడి చేసి చంపింది. శ్రీనివాస్ గ్రామశివారులో గల తన పశువుల పాకలో లేగదూడతో పాటు ఆవును కట్టెశాడు. ఏప్పటిలాగే ఉదయం పూట పాలు తీసేందుకు పశువుల పాక వద్దకు వెళ్లగా రక్తం మడుగులో లేగదూడ పడి ఉంది. దూడ పై చిరుతు పులి దాడి చేసినట్లు అక్కడ అడుగులు ఉండడంతో వెంటనే ఫారెస్ట్ అధికారులకు,స్థానికులకు సమాచారం అందించాడు. వెంటనే అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బాపురాజ్‌లు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ దాడిలో పెద్ద చిరుత పులి దాడి పాల్గొన్నట్టు, దూడ వెనుక భాగంతో పాటు మెడను కొరికే ప్రయత్నం చేసిందన్నారు. ఆ సమయంలో మనుషుల అలికిడి, లేక మరో అలికిడి కావడంతో చిరుతుపులి అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిపారు.చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటన తెల్లవారుజామున జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. బోనాల అటవీ ప్రాంతం నుంచి ఇక్కడి వచ్చిందనీ, తిరిగి మరోసారి ఇక్కడికి వచ్చే ప్రమాదం ఉన్నందున స్థానికులు ఒంటరిగా శివారు ప్రాంతాల్లో సంచరించవద్దనీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ దాడిలో రూ.80 వేల లేగదూడ మృతి చెందినట్లు బాధిత రైతు శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం తనకు పరిహారం అందించి, అదుకోవాలని వేడుకున్నాడు.

## బీరప్ప కామరాతి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



ఇల్లంతకుంట, మే 8, ప్రభాతవార్త:
ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి వెంకట్రావుపల్లి గ్రామాలలో జరుగుతున్న బీరప్ప కామరాతి చౌడాలమ్మ జాతర ఉత్స వాలలో బుధవారం రోజున మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. గ్రామ యాదవులు ఎమ్మెల్యేను దేవాలయం వద్దకు సాదరంగా ఆహ్వానించి బీరప్ప దేవుని తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే బీరప్ప దేవునికి తన మొక్కులు చెల్లించుకున్నారు. యాదవులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎంపీపీ వి. వెంకటమరణారెడ్డి మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్ కరివేద కరుణాకర్ రెడ్డి అంతగిరి వినయ్ కుమార్ పరుశ ప్రవీన్ కుమార్ బాబు కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు ఎమ్మెల్యే వెంబడి ఉన్నారు.

## ఇల్లంతకుంటలో మంత్రి జన్మదినం వేడుకలు



ఇల్లంతకుంట, మే 8, ప్రభాతవార్త:
ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం రోజున కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేఇసన అనంతరం పొన్నం ప్రభాకర్ జిందాబాద్ కవ్వంపల్లి నాయకత్వం వర్థిల్లాలి అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేస్తూ పొన్నం ప్రబాకర్ గైడ్ జన్మదిన వేడుకలు ఆనందోత్స వాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మానుకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ ఒగ్గు రమేష్ ఇల్లంతకుంట మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల పోచయ్య ఇల్లంతకుంట ఏఎంసీ మాజీ చైర్మన్ మామిడి సంజీవ్ పెద్ద లింగాపురం ఎంపిటీసీ కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి ఇల్లంతకుంట మాజీ సర్పంచ్ కూనబోయిని భాగ్యలక్ష్మి బాలరాజు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మచ్చ రాజేశం మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి జమాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మాజీ సర్పంచులు కాంగ్రెస్‌లో చేరిక

ఇల్లంతకుంట, మే 8, ప్రభాతవార్త:
ఇల్లంతకుంట మండలంలోని బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ సమక్షంలో మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇల్లంతకుంట గ్రామ తాజా మాజీ సర్పంచ్ కూనబోయిన భాగ్యలక్ష్మి బాలరాజు జంగారెడ్డి పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తూముకుంట శ్రీలత నరేందర్ రెడ్డి లతోపాటు సీనియర్ కార్యకర్తలు వార్డు మెంబర్లు మామిడి తిరుపతి బండారి మాధవి ఎర్రోజు కిషన్ బాబు కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల పరిషత్ అధ్యక్షుడు వి. వెంకట రమణారెడ్డి ఇల్లంతకుంట మాజీ మండల పరిషత్ అధ్యక్షులు గుడిసి ఐలయ్య యాదవ్ ఒగ్గు రమేష్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతగిరి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసి సంక్షేమ శాఖ మంత్రి జన్మదిన వేడుకలు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :
సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు సూరదేవరాజు అధ్వర్యంలో బీసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ అధ్యక్షుడు మాట్లాడుతూ కరీంనగర్ ఎంపిగా సిరిసిల్లకు అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. కార్మికుల కొసం ఈఎసఐ అసుపత్రి, కేంద్రియ విద్యాలయం వంటి ఎన్నో అబివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూనె శ్రీనివాస్, సత్యనారయణ, నాగభూషణం, వెంకటేశం, ప్రసాద్, రాములు, శంకర్, ఎల్లయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పోన్నం జన్మదిన వేడుకలు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :
సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రవాణా,బీసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గాంధిచౌక్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భగా కేక్ కట్ చేసి శుభాకంక్షలు తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్మికులు,కర్షకులు అందిరికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఎంపి నిధుల నుండి సిరిసిల్ల ప్రాంతం ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజి డిసిసి అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, మాన్య ప్రసాద్, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజు,అకునూరి బాలరాజు, గొలి వెంకటరమణ, గడ్డం నర్స య్య, కళ్యాణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తాలో యువజన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి చుక్క రాజశేఖర్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండల కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు టోనీ, అసెంబ్లీ ఇన్‌ఛార్జి చుక్క శేఖర్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పెప్పర్ స్ప్రేను సైతం ఎదుర్కొని పోరాడిన యోధుడని అన్నారు. పొన్నం ప్రభాకర్ నిండు, నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెష్ అధ్యక్షులు టోనీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు వైద్య శివ ప్రసాద్, లింగాల భూపతి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు మోర రాజు, సీనియర్ నాయకులు నేరెళ్ల నరసింగం, మచ్చ శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, రాపల్లి ఆనందం, మోర లక్ష్మిరాజం, ఎద్మల ప్రతాప రెడ్డి, ఆసాని సత్యనారాయణ రెడ్డి, సామల గణేష్, సుద్దాల శ్రీనివాస్, లింగం రాణి, మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, మాజీ వార్డు సభ్యుడు రెడ్డి పర్శ రాములు, అలకుంట దుర్గయ్య, ఎండి.హమీద్, గుంజె గోపాల్, కుర్మయ్య, శ్రీనివాస్, వెంకటేష్, కిట్టు, కుమార్, శేఖర్, కార్యకర్తలు తదితరులున్నారు.

## షేడ్ టన్నెల్‌లో కూరగాయల పెంపకం





తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం, బాబు జగ్జీవన్ రాం వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్స రం చదువుతున్న విద్యార్థులు షేడ్ టన్నెల్‌లో కూరగాయలు పండిస్తున్నారు. ఈ మేరకు విద్యార్థులు అభిరాం, అఫ్రిన్, అలేఖ్య, అపూర్వ, ధన్విక్ష, భరత్ కుమార్, లలిత సాయి, పవన్, అనుభవ అభ్యాస కార్యక్రమంలో భాగంగా షేడ్ టన్నెల్లో ఆకు కూరలు పాలకూర, మెంతి, కొత్తిమీర, తీగ జాతి కూరగాయలు సొరకాయలు, కాకర కాయలు పండిస్తున్నారు. ఈ సందర్భంగా వారు షేడ్ టన్నెల్ కూరగాయల సాగు ఎంతో లాభదాయకం అని తెలిపారు. షేడ్ టన్నెల్లో కలుపు, చీడ పీడల సమస్యలు చాలా తక్కువ అని తెలిపారు. దిగుబడి, నాణ్యత ఎక్కువగా వస్తుందని వారు పేర్కొన్నారు. షేడ్ టన్నెల్లో ఎలాంటి చీడ పీడల సమస్యలుండవని, కాబట్టి పురుగుల మందులు ఉపయోగించకుండా సేంద్రీయ పద్ధతిలో ఆకు కూరలు సాగు చేయవచ్చని పేర్కొన్నారు.

## రాయపర్తి బస్టాండ్‌ను పరిశీలించిన డిఎం

రాయపర్తి, మే 4, ప్రభాతవార్త:
రాయపర్తి బస్టాండ్‌ను పరిశిలించిన డిఎం తొర్రూర్ డిపో మేనేజర్ వి. పద్మావతి మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రంజాన్‌లో చల్లటి వాటర్ అలాగే చుట్టుపక్కల ఎలాంటి ప్రైవేట్ వాహనాలు నిలపకుండా, బస్టాండ్లో అన్ని బస్సు లు ఆగే విధంగా లైటింగ్ బోర్డ్స్ ఏర్పాటు చేస్తామని అలాగే కంట్రోలర్ మీకు అందుబాటులో ఉంటారని ప్రయాణికులకు తెలియజేశారు. డిపో మేనేజర్‌తో ఎస్‌టిఐ, జి.రజిత టిఐ, కేవి రెడ్డి, రాయపర్తి కంట్రోలర్ ఎస్‌టి బ్రహ్మం పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రకియలో మైకో అబ్జర్వర్ల పాత్ర ప్రధానం





**- కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ఎన్నికల ప్రకియలో మైకో అబ్జర్వర్ పాత్ర ప్రధానమని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయ సముదాయాల సముదాయంలో బుధవారం మైకో అబ్జర్వర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మైకో అబ్జర్వర్ పోలింగ్ ముందు రోజు పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించారు. ఎన్నికల జరిగిన తీరును పర్యవేక్షించి అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మైకో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళిని ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని అన్నారు .ఎన్నికల నియమావళి అమలు తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైన నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకార్యలు మాక్ పోలింగ్ ఇతర అంశాలను పరివీలించాలని వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఏఆర్ఓ పూజారి గౌతిమి,ఏఆర్ఓ రాజేశ్వర్ సిపిఓ శ్రీనివాస్ చారి ,శ్రీకాంత్ , మల్లికార్జున, మైకో అబ్జర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి 87లక్షలకు పైగా నగదు జప్తు

**- కోటి 86లక్షలకు పైగా విడుదల**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 87లక్షల 99వేల 732 రూపాయలను జప్తు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 86లక్షల 33వేల 332 రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమరి ్పంచని కారణంగా లక్షా 66వేల 400 రూపాయలు విడుదల చేయలేదని, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# స్ట్రాంగ్ రూంలో భద్ర పరిచిన సింబల్ లోడింగ్ యూనిట్లు

**- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భారత ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్లను సీల్ చేసి స్ట్రాంగ్ రూంలో భద్ర పర్చామని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జివి. శ్యాంప్రసాద్‌లాల్‌లో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో పెద్దపల్లి, రామగుండం, మంథని మూడు నియోజక వర్గాలకు చెదిన సింబల్ లోడింగ్ యూనిట్లతోపాటు, రిజర్వ్ యూనిట్‌లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రత పరిచారు. ఈ సందర ్భంగా జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాటడుతూ వివి ప్యాట్లలో అభ్యర్థుల చిహ్నాలను లోడ్ చేయడానికి ఉపయోగించే పరికరాలను సింబల్ లోడింగ్ యూనిటు ్లు అంటారని, సింబల్ లోడింగ్ యూనిట్‌లను ఫలితాలు ప్రకటించిన తరువాత కనీసం 45 రోజుల పాటు స్ట్రాంగ్ రూంలో ఉంచబడుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, తహవీల్దార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సబంధిత ఇంజనీర్‌లు, ఈడిఎం కవిత, అధికారులు తదితరులున్నారు.

# స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్‌ల ఏర్పాట్లు చేయాలి

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** లోక్ సభ ఎన్నికల పోలింగ్ నమోదైన ఈవిఎం యంత్రాల తరలింపునకు స్ట్రాంగ్ రూమ్‌లను సిద్ధం చేయాలని, అలాగే కౌంటింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు తెలిపారు. బుధవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జెఎన్‌టియు మంథని కళాశాలను అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్ లాల్, జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర్‌లతో కలిసి పరిశీలించి, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెర్ నియోజక వర్గం పరిధిలోని ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ జెఎన్‌టియు రామగిరి కళాశాలలో జరుగుతుందని అన్నారు. మే 13న పోలింగ్ ముగిసిన తర్వాత పోలైన ఈవిఎం యంత్రాలు, రిసెప్షన్ కేంద్రాల నుంచి నేరుగా జెఎన్‌టియు కళాశాలలోని స్ట్రాంగ్ రూంలకు చేరుకుంటాయని అన్నారు. జెఎన్‌టియు కళాశాలలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్, అక్కడ చేయాల్సి న ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు వి.హనుమ నాయక్, బి.గంగయ్య, తహశీల్దార్‌లు, సంబంధిత అధికారులున్నారు.



# కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి

**- కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**
**- పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్**
**- కొనుగోలు కేంద్రాల పరిశీలన**





**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి, నేరెళ్లలోని కొనుగోలు కేంద్రాలను పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ బుధవారం పరిశీలించారు. ముందుగా కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించి, నిర్వహకులకు పలు సూచనలు చేశారు. అంకిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి డబ్బులు పొందిన రైతుతో కొనుగోలు కేంద్రం నిర్వహకుడి ద్వారా కమిషనర్ ఫోన్ చేయించి స్వయంగా మాట్లాడారు. డబ్బులు ఎన్ని రోజుల్లో బ్యాంక్ ఖాతాల్లో పడ్డాయని, ఏమైనా ఇబ్బందులు ఎదురు అయ్యాయా అడిగి తెలుసుకోగా, ఎలాంటి ఇబ్బందులు కాలేదని, సదరు రైతు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ధాన్యం సేకరణ రిజిస్టర్లు పరిశీలించి కమిషనర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. రైతులు తమ ధాన్యం కింద, దానిపైన టార్పాలిన్ పెట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, లారీల సంఖ్య పెంచాలని, ఈ మేరకు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీ చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు వెంట వెంటనే పడేలా చూడాలని కమిషనర్ పేర్కొన్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల మెనేజర్ జితేంద్ర ప్రసాద్, డిఆర్‌డిఓ శేషాద్రి, అదనపు డిఆర్‌డిఓ శ్రీనివాస్, ఎపిఓ పాపా రావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అలర్ట్‌గా ఉండాలి

**- రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు - ప్రతి రైతు సెల్ నెంబర్ ఎంట్రీ చేయాలి**
**- తేమ శాతం రాగానే ధాన్యాన్ని తూకం వేయాలి**
**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్**
**- కొత్తపల్లి వరిధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, వారం రోజులపాటు అధికారులు అంతా అలర్ట్‌గా ఉండాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టం జరగకుండా చూడాలని సూచించారు. బుధవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యానికి సంబంధించిన తేమ శాతాన్ని పర్యవేక్షించారు. ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రానికి వచ్చింది.. డబ్బులు రైతుల అకౌంట్‌లో జమ అయ్యాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులతోనూ మాట్లాడారు. ధాన్యం డబ్బులు సకాలంలో బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నాయా అని అక్కడికి వచ్చిన రైతులను అడిగి తెలుసుకున్నారు. మూడు, నాలుగు రోజుల్లోనే బ్యాంక్ ఖాతాలో జమవుతున్నాయని, రైతులు కమిషనర్‌కు వివరించారు. రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ప్రతి రైతుకు సంబంధించిన సెల్ నంబర్‌ను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ నిబంధనను కచ్చితంగా అధికారులు సిబ్బంది పాటించాలని సూచించారు. దీంతో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. సరిగా తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని సూచించారు. తరుగు పేరిట మిల్లర్లు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని పేర్కొన్నారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు రైతులకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అధికారులు తరచూ కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు తీసుకొచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, సివిల్ సప్లై డీఎం రజినీకాంత్, ఇన్చార్జి డిఎస్ఓ సురేష్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డిసిఓ రామానుజ చార్య, డీఆర్డిఓ శ్రీధర్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి సంపూర్ణ సహాకారం అందిస్తా

– రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని విశ్వబ్రాణుల అభివృద్ధికి అదేవిధంగా విశ్వబ్రాహ్మణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తాను అన్ని విధాలుగా సహకారం అందిస్తానని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీదర్‌బాబు అనా న్నరు. బుధవారం మంథని పట్టణంలోని విశ్వబ్రాహ్మణ వీధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని కోడ్ ముగిసిన వెంటనే విశ్వ బ్రాహ్మణ వీధిలో ప్రత్యేకంగా పర్యటించి అక్కడ సమస్యలను పరిష్క రించటానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇక్కడ తాగునీటి సమస్య లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని అదేవిధంగా డ్రైనేజీ,సిసి రోడ్ల నిర్మాణంతో పాటు ఇతరాత్ర సమస్యలన్ని పరిష్కారం చేస్తామన్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణం సంఘం నాయకులు వారి కుటుంబ సభ్యులతో సహ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ అధ్యక్షత వహించగా



మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, ప్రచారకమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్ కాంగ్రెస్ నాయకులు జంభోజు సమ్మయ్య, మూల సరోజన, శ్రీరంభట్ల సంతో షిణి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గర్రెపల్లి రాజవీరు, సదా నందం, కాయితోజు సమ్మయ్యతో పాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బీఎస్పీ మంథని నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి రాజీనామా

ముత్తారం, ప్రభాతవార్త.



బీఎస్పీ మంథని నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఏట సంపత్ తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన తన రాజీనామా పత్రాన్ని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్‌కు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పరిణామాల నేపథ్యంలో వ్యక్తి గత కారణాల వల్ల పదవికి, పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తోడేటి శశి కుమార్ భార్య శారద అనారోగ్యంతో బాధ పడుతూ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకుంది. బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ బాధితురాలి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బైరి రాజు, సాదా దేవేందర్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు చేయాలంటూ చందుర్తిలో రైతుల నిరసన

చందుర్తి, ప్రభాతవార్త.



ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రైతులు సింగిల్ విండో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించడం లేదని రైతులు బుధవారం నిరసన తెలిపారు. అనంతరం మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం వర్షానికి తడిసిపోయిందని, లారీల కొరతతో ధాన్యం రవాణా కావడం లేదని అన్నారు. వెంటనే లారీలను ఏర్పాటు చేసి రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని తరలించాలని అన్నారు. లేనిచో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట రైతులు పాల్గొన్నారు.



## గంగుల జన్మదినం సందర్భంగా రక్తదానం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బుధవారం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వారు రక్తాన్ని సేకరించగా సుమారు సుమారు 30 మందికిపైగా రక్తాన్ని ఇవ్వడం జరిగిందని ఒక ప్రకటనలో ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు.. సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రి రోగులు, మాత శిశు సంక్షేమ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచామన్నారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ, నగర మేయర్ సునీల్ రావు, పార్టీ నగర అధ్యక్షుడు చల్లా హరి శంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవెని మధు, కార్పొరేటర్లు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెంటల్ హెల్త్ ఈఎన్‌టిలపై అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్‌లో భాగంగా గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మెంటల్ హెల్త్ ఈఎన్‌టిలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు ఆదేశాల మేరకు కార్యక్రమం ఏర్పాటు చేశారు. మెంటల్ హెల్త్ ఈఎన్‌టి కేసుల గుర్తింపు, రిఫరల్ చేయడంపై అవగాహన కల్పించారు. బీపీ షుగర్, క్యాన్సర్ తదితర కేసులను గుర్తించి రెఫరల్ కేసులను చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి పంపించాలని శిక్షణ ద్వారా వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వసంతరావు, పిఓఎన్‌సిడి డాక్టర్ రజిత, జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఉమాదేవి, వైద్యులు రేణు, ప్రియాంక, అనిత, హర్షిని, ప్రవీణ్‌కుమార్, స్థానిక వైద్యాధికారి వేణుగోపాల్, సీహెచ్‌ఓలు సత్యనారాయణ, రమేష్‌లతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రావన్‌కుమార్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి: డాక్టర్ గంగాసాగర్

– దోషులను కఠినంగా శిక్షించాలి



**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:** డాక్టర్ శ్రావన్‌కుమార్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, దోషులను కఠినంగా శిక్షించాలని ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజుల క్రితం జరిగిన కోరుట్ల గవర్నమెంట్ హాస్పిటల్‌లో డాక్టర్ శ్రావన్‌కుమార్, హాస్పిటల్ సిబ్బందిపై జరిగిన దాడిలో సంఘటనకు పాల్పడిన నిందితులను ఏ ఒక్కరిని అరెస్ట్ చేయకపోవడంపై ఐఎంఏ మెట్‌పల్లి అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. డాక్టర్ శ్రావణ్‌కుమార్‌ను సస్పెండ్ చేయడాన్ని ఏకపక్షంగా నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. సస్పెండ్ చేసిన డాక్టర్ శ్రావణ్‌కుమార్‌ను వెంటనే విధుల్లోకి తీసుకొని నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సెక్రటరి ఆనంద్‌బాబు, డాక్టర్లు జాకబ్ కిరణ్, విద్యాసాగర్, వెంకట్‌రెడ్డి, నిర్మలరెడ్డి, రమేష్, పద్మ, త్రివేణి, మానస, పట్టణ వైద్యులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం-1 నూతన కార్యవర్గం ఎన్నిక



**మల్లాపూర్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం–1 నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దొంతి సుభాష్, ఉపాధ్యక్షులుగా పోలాస రాజన్న, కోశాధికారిగా శ్రీరాముల శ్రీకాంత్, రైటర్‌గా తుమ్మనపల్లి శ్రీనివాస్‌ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభ్యవృద్ధికి తోడ్పాడుతామని సంఘ సభ్యుల సూచనల మేరకు సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మెనూ

పాలకుర్తి, ప్రభాత వార్త:

పార్లమెంట్ ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికల సంఘం మెనూను ప్రకటించింది. విధులకు హాజరయ్యే సిబ్బందికి 12వ తారీఖున సాయంత్రం 4 గంటలకు సమోసా, మజ్జిగ, ఐదు గంటలకు మజ్జిగ, నిమ్మరసం, ఏడు గంటలకు రైస్ వెజిటేబుల్ కర్రీ, చపాతి, టమాటా పప్పు, పెరుగు ఇవ్వనున్నారు. అలాగే 13న పోలింగ్ రోజు ఉదయం 6 గంటలకు టీ, రెండు అరటి పండ్లు, ఎనిమిది గంటలకు మజ్జిగ, నిమ్మరసం, 11 గంటలకు మజ్జిగ నిమ్మరసం, 12 నుండి 1 గంట మధ్యలో రైస్, ఎగ్గు కర్రీ, వెజిటెబుల్ కర్రీ ఇవ్వనున్నారు. సాయంత్రం మూడు గంటలకు మజ్జిగ నిమ్మరసం, నాలుగు గంటలకు మజ్జిగ నిమ్మరసం, ఐదున్నరకు టీ తో పాటు గుడ్డే బిస్కెట్ ప్యాకెట్ ఇవ్వనున్నారు.

# ఓట్ల ముహూర్తం దగ్గరి పడ్డది

## ముక్కలేదు.. సుక్కలేదు.. ఎంపి ఎన్నికల్లో పల్లెల్లో కనిపించని దావత్‌లు

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికలకు ముహూర్తం దగ్గరపడ్డది.. 13న ఓట్లేసే ముహూర్తం మిగిలి ఉన్నది మూడు రోజులే.. జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకుల్లో పార్లమెంట్ ఎన్నికల జోష్.. ప్రజలు ఆశించినంతగా లేదు.. కులాల వారిగా ఆత్మీయ సమ్మేళనాలు లేవు.. సోషల్ మీడియాపైననే అభ్యర్థులు, పార్టీల ఫోకస్ దానికి తోడు, కార్నర్ మీటింగ్‌లు, బహిరంగ



సభలతో సరిపెట్టుకుంటుండడంతో, అటు పల్లెల్లో, ఇటు పట్టణాలల్లో ఓటర్లు ఆశించిన మేరకు ఇంత వరకు ముక్కలేదు.. సుక్కలేదు.. ఓటున్న మనిషికి వచ్చి.. దండులు పెట్టిన దిక్కులేదు అంటూ ప్రజలు వాపోతున్నారు. ఈ సారి లోకసభ ఎన్నికలలో పోటిచేస్తున్న అభ్యర్థుల్లో ఖర్చు తగ్గుతుందని ఇది సమాజానికి మంచిదేనంటున్న ప్రజాస్వామికి వాదులు. ఎన్నికల వస్తున్నాయంటే.. రాజకీయ పార్టీలకు మంది, మార్బాలం, జెండాలు, గ్రామానికో డిజె సౌండ్ సిస్టం, పొద ్దంత గల్లీ గల్లీలో ప్రచారాలు, పొద్దుబూకినంక ద్వితీయ శ్రేణి నేతల ఆధ్వర్యంలో మందు దావత్‌లు, తెల్లరాగానే టిఫిన్లు, మద్యాహ్నం చికెన్, మటన్, బిర్యానీలు ఉండేవి. అలాంటిది. కన్నెత్తి చూసే నాయకులు కరువైపోయారని ఓటర్లు వాపోతున్నారు. గుళ్లల్లో ప్రత్యేక పూజలు కరువైపోయాయి. మజీద్‌లు, చర్చిలు, కమ్యూనిటీ భవనాలు, ఫంక్షన్‌హాల్‌లలో కుల సంఘాలకు చందాలు ఇవ్వడం లాంటి సంఘటనలు నిత్యం జరుగుతుండేవి. దీనికి తోడు ఆ పార్టీ నుండి ఈ పార్టీలోకి గోడదూకే నాయకులు, వారి రాజకీయ పరపతిని బట్టి, పోలింగ్‌కు పైసలు ఇచ్చేవారు.

2023 నవంబర్ ఎన్నికల వరకు ఇదే పరిస్థితులు. ఎన్నికలు అంటే ఇట్లనే ఉండేవి. రాష్ట్రంలో 119 శాసనసభ స్థానాలు, 17 పార్లమెంట్ స్థానాలలో ఒక ఎత్తు అయితే.. 2021 హుజురాబాద్ ఉప ఎని ్నకలలో రాజకీయ పార్టీలకు ఓటర్ల విలువ అంటే ఏమిటో..? ఓటు ఉన్న మనిషికి కోటి దండాలు ఎలా పెట్టాలో.. అనాడు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకరిని మించి, ఒకరు ఓటర్ల నీడల్లో మెదిలారు. అలాంటిది. హుజురాబాద్ నియోజకవర్గం ఎన్నికలు అంటేనే.. చాలా కాస్లీ గురూ అన్న పరిస్థితులు అప్పుడు దాపరించాయి. ఇప్పుడు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అంతో.. ఇంతో.. తృణమో.. ప్రణమో... ఓటర్ల చెంతకు అన్ని రాజకీయ పార్టీలు చేర్చాయి. ప్రస్తుతం జరగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో ఆయా రాజకీయ పార్టీలలో ప్రథమ, ద్వితీయ శ్రేణి నాయకులతోనే.. రోజు వారి ఖర్చులతో సరిపెట్టుకుంటున్నారు. ఇంత వరకు ఇంక ప్రజల చెంతకు ఏమి చేరకపోవడంతో.. ఓటర్లు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. ఇగ మిగిలింది మూడు రోజులే కదా..? చూద్దాం.. ఎవరైన రాపోతారా..? అంటూ ఓటర్లు పలు పలు విధాల ఆలోచనలతో మునిగితేలుతున్నారు.

---

# అయ్యప్ప ఆలయంలో అన్నదానం.. స్వచ్ఛంధ దాతలకు ఆహ్వానం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ లోని అయ్యప్ప ఆలయంలో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమానికి నిర్వహణ జరుగుతుందని ఆలయ అర్చకులు ఇందుర్తి జానకి రామారావు తెలిపారు. మండల దీక్షను పురస్కరించుకొని ఆలయంలో అన్నదాన కార్యక్రమం కొనసాగేదని, ఇకపై ప్రతి బుధవారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిరుపేదల కోసం నిర్వహించడం జరుగుతుందని, ఆ కార్యక్రమాన్ని ఇవాళ దేవుని సంకల్పంతో ప్రారంభించడం జరిగిందని గురుస్వామి తెలిపారు. స్వచ్ఛంధ దాతలు ఎవరైనా అన్నదాన కార్యక్రమం చేయదలిస్తే ఆలయ కమిటికి తెలియజేసి అన్నదాన కార్యక్రమం సహకరించగలరని గురుస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మాశాస్త్ర సేవా సమితి కమిటి అధ్యక్షులు నేరెళ్ళ అశోక్, ప్రధాన కార్యదర్శి తౌటం కరుణాకర్, ఉపాధ్యక్షులు నంగునూర్ సాగర్ గుప్తా, దేశిని ఐలయ్య,



సుద్దాల కార్తీక్, కొండి రాజు, వేముల హరికృష్ణ, భూపతి శివ కుమార్, మండల వెంకటస్వామి, భక్తులు పాల్గొన్నారు.

---

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ప్రలోభాలకు రాజకీయ ఒత్తిళ్లకు లొంగవద్దు

### స్వేచ్ఛాపూరిత వాతావరణంలో ఓటు వేయాలి

### టిపాస్ ఉమ్మడి జిల్లా నాయకులు మాచర్ల బిక్షపతి

ములుగు, మే 8, ప్రభాతవార్త :

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన భారత దేశంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మాచర్ల బిక్షపతి పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు చేసే ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాపూరిత వాతావరణంలో కుల మతాలకు అతీతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎవరైతే దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతారో, ఎవరైతే మన దేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలుపుతారో, ఎవరైతే మన దేశం ఆత్మగౌరవం కాపాడుతారో, ఎవరైతే పార్టీ ఫిరాయింపులను తాకట్టు పెట్టరో, ఎవరైతే మన దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తారో వారికే మనం ఓటు వేయాలని ఆయన తెలిపారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో ఎంతో పవర్‌ఫుల్ అని, దీని ద్వారా మంచి దేశంలో మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చునని అన్నారు. ఓటు హక్కును వినియోగించుకుంటేనే సమర్థులైన నాయకులను ఎన్నుకోగలుగుతామని ఆయన పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజల్లో ఓటు వినియోగం పట్ల అవగాహన రోజు రోజుకు పెరుగుతుందని తెలిపారు. ప్రజల తలరాత మార్చే శక్తి ఒక్క ఓటుకు మాత్రమే ఉందని, అది గుర్తెరిగి ప్రజలు ఓటును విధిగా వేయాలని అన్నారు. ప్రజల కోసం, ప్రగతి కోసం పాటుపడే నాయకులను ఎన్నుకొని దేశాన్ని ప్రపంచలోనే అగ్రగామిగా నిలిపే పార్టీలకే పట్టం కట్టాలని మాచర్ల బిక్షపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టిపాస్ ములుగు జిల్లా అధ్యక్షులు సల్లగొండ పద్మాకర్ రెడ్డి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శేఖర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాలొన్నారు.

---

# మహిళకు నేత్ర అసోసియేషన్ ఆర్థికసాయం


గూడూరు, మే 8, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పొడుగు సోమక్క గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతుండగా ఆమెకు చికిత్స నిమిత్తం అక్కడి నేత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయమందించారు. ఈమేరకు బుధవారం సోమక్క ఇంటికి వెళ్లిన అసోసియేషన్ ప్రతినిధులు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని ఆమెకు అందజేసారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన ప్రతినిధి బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఆపదలో ఉన్నవారికెవరికైనా తమ అసోసియేషన్ అవసరమైన సాయమ ందిస్తుందన్నారు. విద్య, వైద్యం కొరకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే వారికి నేత్ర అసోసియేషన్ అండగా నిలుస్తుందని, వారికి ఆర్థిక తోడ్పాటునందిన్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతి శ్రీను, మెరెడ్డి సుమన్, బత్తుల రామన్న, ఎం ప్రశాంత్, డి కుమారస్వామి, పి ఏకాచారి, హరికృష్ణ, ఎం సురేష్, ఎండి అలీ, డి మహేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొనా ్నరు.



---

# హుజూరాబాద్ వార్త



# పట్టుదలతో సాధన చేసి క్రీడల్లో రాణించాలి

### విద్యార్థులు ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి

### క్రీడలతో మానసికోల్లాసం, ఆరోగ్యం కలుగుతుంది

### జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ బాదం ప్రవీణ్

ములుగు, మే 8, ప్రభాతవార్త :



పట్టుదలతో సాధన చేసి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ బాదం ప్రవీణ్ అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ములుగు జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు ఉచితంగా క్రికెట్ కోచింగ్ ఇస్తున్నారు. కాగా ములుగు జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో బుధవారం క్రికెట్ క్రీడాకారులను నెట్ ప్రాక్టీసు ఏర్పాటు చేయగా బాదం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడి ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతీది స్పోర్టివ్ గా తీసుకోవాలని ఆయన సూచించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. పట్టుదలతో ప్రయత్నం చేస్తే సాధించలేనిదీ ఏమీ ఉండదని ఆయన తెలిపారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, ప్రతి ఒక్కరు రోజుకు కనీసం గంట సేపైన ఏదో ఒక ఆట ఆడాలని ఆయన పేర్కొన్నారు. పిల్లలకైనా, పెద్దలకైనా క్రీడలతో మానసికోల్లాసం కలిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆయన వివరించారు. హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ కోచింగ్ ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్‌లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జనసభలో ప్రధాని మోడీని సన్మానించిన కార్పొరేటర్

పోచమ్మ మైదాన్, మే 08 ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ప్రధాని నరేంద్ర మోడీని సన్మానించారు. బుధవారం ఓరుగల్లు నగరంలో జరిగిన బిజెపి ఓరుగల్లు జనసభలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీని నవీన్ ప్రత్యేకంగా తయారు చేయించిన కాషాయ కండువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అగ్ర నాయకులు, జిల్లాల అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

